జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం | 24 | జనవరి | 2025 ◆ పేజీలు : 7

## బ్యాంకు అధికారులు భద్రత ఏర్పాట్లను మెరుగుపరుచుకోవాలి

### పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి




*కరీంనగర్ క్రైం,జనవరి 23, (ప్రజాజ్యోతి ):*
బ్యాంకు అధికారులు భద్రత ఏర్పాట్లను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సూచించారు,ఏటీఎం, బ్యాంకు దోపిడీ ఘటనలు వెలుగుచూస్తున్న నేపథ్యంలో నేర నివారణ చర్యల్లో భాగంగా కమిషనరేట్ లో గురువారం బ్యాంకుల అధికారులతో సీపి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ

మిగతా 2 లో...



## జగిత్యాల ఆర్టీసీ బస్టాండ్...
# వాహనాలకు అడ్డా...!

*జగిత్యాల్ టౌన్, జనవరి 23, (ప్రజాజ్యోతి )*
జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ లో వాహనాలకు నలుమూలలో పార్కింగ్ కు అడ్డాగా మారింది. ఇలా పార్కింగ్ చేయడం ఆర్టీసీ బస్సులను బస్సులు బయటకు వెళ్లే దారిలో రోడ్డు మీద పార్క్ చేయాల్సి వస్తుంది.బస్టాండ్ లో ఇలా వాహనాలు పార్కింగ్ చేసిన అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. బస్టాండ్ ఆవరణలో ఏదైనా జరగరాని సంఘటన జరిగితే ఇన్సూరెన్స్ లాంటివి వర్తించవు.బస్సులు పార్కింగ్ చేయాల్సిన స్థానంలో ప్రైవేటు స్టాల్స్ కి అద్దెకు ఇచ్చి ఆర్టీసీ వాహనాలను బస్సులు బయటకు వెళ్లే దారిలో పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇలా చేయడం మూలంగా వచ్చి వెళ్లే బస్సులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. దారిలో వాహనాలను నిలుపుదల చేయడం వల్ల వచ్చి,వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది అని ప్రయాణికులు వాపోతున్నారు. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు,నో పార్కింగ్ బోర్డులు పెట్టిన కానీ ఫలితం శూన్యం. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుని వాహనాలను పార్కింగ్ స్థానంలోనే పార్కింగ్ చేసేలా చేసి ప్రయాణికుల ఇక్కట్లను తీర్చవలసిందిగా వేడుకుంటున్నారు.అలాగే బస్టాండ్ లోన నుండి బయటకు వెళ్లే దారిలో రాత్రివేళ యందు విద్యుత్ దీపాలు లేకుండా ఉండటం మూలంగా అసాంఘిక కార్యక్రమాలకు తావు తీసే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. ఈ విషయాన్ని స్థానిక డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లిన స్పందన కరువైందని ప్రయాణికులు, ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఇక్కట్లను తొలగిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

## కొండాపూర్ లో
## టెన్షన్ టెన్షన్...
# పెద్దపులి... సంచారం



2 లో...



5 లో..

## కరీంనగర్ కు నేడు కట్టర్ రాక..

**24 గంటలపాటు తాగునీటి సరఫరాను ప్రారంభించనున్న కేంద్ర మంత్రి**

**బండి సంజయ్ తో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న మనోహర్ లాల్ కట్టర్**

**బైపాస్ రోడ్ లో డంప్ యార్డ్ ను సందర్శించున్న కేంద్ర మంత్రి**

**హౌజింగ్ బోర్డు కాలనీలో జరిగే బహిరంగ సభకు హాజరుకానున్న కట్టర్**

**కేంద్ర మంత్రి పర్యటనలో పాలొననున్న రాష్ట్ర మంత్రులు పొంగులేటి, పొన్నం..**



## రైస్ మిల్లు పై చీఫ్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు

*జగిత్యాల బ్యూరో, జనవరి 23, ప్రజాజ్యోతి:*
జగిత్యాల జిల్లాలో చీఫ్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. జిల్లాలో లక్ష్మి బాలాజీ ఇండస్ట్రీస్, తక్కలపెల్లీ, జగిత్యాల రూరల్ మండలం, లక్ష్మిగణపతి ఇండస్ట్రీస్, తక్కల్లపెల్లి, జగిత్యాల రూరల్ మండలం, శ్రీ గణేష్ మోడరన్ రైస్ మిల్, తాటిపెల్లి, జగిత్యాల రూరల్ మండలం మరియు శ్రీ అభయాంజనేయ సాయి ఇండస్ట్రీస్, తక్కలపెల్లి గ్రామము జగిత్యాల రూరల్ మండలం రైస్ మిల్లులు తనిఖీ చేసినారని తెలిపినారు. తదుపరి, ఆ మిల్లుల గోదాములలో వరిధాన్యం తనిఖీలు చేసి ఏదైనా అవకతవకలు ఉన్నచో శాఖా పరమైన చర్యలు

మిగతా 2 లో...



## బ్యాంకు అధికారులు భద్రత ఏర్పాట్లను మెరుగుపరుచుకోవాలి



(మొదటి పేజీ తరువాయి...)

మాట్లాడుతూ బ్యాంకుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, నిపుణులైన సెక్యూరిటీ సిబ్బంది నియామకంతోపాటు సైబర్ నేరాలను అడ్డుకునేందుకు ఎప్పటికప్పుడు సాఫ్ట్ వేర్ ను అప్ డేట్ చేసుకోవాలన్నారు.నగదు రవాణా ఏటీఎంలో నగదు నింపడం,సీసీ ఫుటేజ్ నిర్వహణ,సెక్యూరిటీ గార్డ్ నియమించుట,అలారం వ్యవస్థ,రాత్రి భద్రత వంటి అంశాలపై బ్యాంకు అధికారులు తీసుకుంటున్న భద్రత చర్యలపై అడిగి తెలుసుకున్నారు.బ్యాంకర్లు,నగదు రవాణాదారులు రవాణా వాహనాల జిపిఎస్ ట్రాకింగ్ వ్యవస్థతో పాటు సరైన గమ్యస్థానం స్థానిక పోలీసు అధికారుల ఫోన్ నంబర్ లను కలిగి వుండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ ఏఎస్పీ శుభం ప్రకాష్, ప్రొబెషనరీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, ఏసీపీ లు వెంకటస్వామి,కాశయ్య,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆంజనేయులు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కొండాపూర్ లో టెన్షన్ టెన్షన్...

### భయాందోళనలో గ్రామస్తులు



**కొడిమ్యాల, జనవరి 23,(ప్రజాజ్యోతి):**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామ శివారులో పెద్దపులి సంచారం కలకలం రేపుతుంది. గ్రామానికి చెందిన గుండు బాబు అనే రైతుకు సంబంధించిన ఆవును గురువారం తెల్లవారుజామున చంపితిన్నట్లు గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చారు.బాధితుని సమాచారం మేరకు అటవీ శాఖ సిబ్బంది సంఘటన స్థలాన్ని సీసీ కెమెరా ఫుటేజి ద్వారా పరిశీలించి పెద్దపులి ఆవుని చంపితిన్నట్లు నిర్ధారించారు.రైతులు వ్యవసాయ పనులకు వెళ్లేవారు ఒంటరిగా కాకుండా జట్టుగా వెళ్లాలని,అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## రైస్ మిల్లు పై చీఫ్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు



(మొదటి పేజీ తరువాయి...)

తీసుకుంటామని తెలిపినారు. ఇట్టి తనిఖిలో పి. శశిధర్ రాజు, చీఫ్ విజిలెన్సు అధికారి, కే. ప్రభాకర్, ఓ ఎస్ డి ఎం. శ్రీధర్ రెడ్డి, ఓ ఎస్ డి, శేఖర్ రెడ్డి, డి.ఎస్.పి, ఎస్. జితేందర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి, జితేంద్ర ప్రసాద్, జిల్లా మేనేజర్, పౌరసరఫరాల కార్పొరేషన్, పి. నిత్యానందం, సహాయ పౌరసరఫరాల అధికారి, సిన నాయక్, సహాయ మేనేజర్, పౌరసరఫరాల కార్పొరేషన్, బి ఎస్ ఎస్ వర ప్రసాద్, నాయబ్ తహసిల్దార్, (పౌరసరఫరాల) మరియు కే. రాజేంద్ర ప్రసాద్, పౌరసరఫరాల ఇన్స్పెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మరమ్మత్తులు చేసిన జగిత్యాల జిల్లా పోలీసులు

**జగిత్యాల క్రైమ్, జనవరి 23 ప్రజా జ్యోతి:**

రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో బాగంగా గుంతలు పడ్డ రోడ్డును గురువారంజగిత్యాల జిల్లా పోలీసులు మరమ్మతులు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరుగు ప్రదేశాల్లో ప్రత్యేక చర్యలు చేపడుతూ ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసులు కృషి చేస్తునారు. ఇందులో భాగంగా మెట్ పల్లి పట్టణం లోని ఆర్టీసీ బస్ డిపో సర్కిల్ దగ్గర గుంతలు ఏర్పడ గా వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రజల సౌకర్యం మరియు వారి భద్రత దృష్ట్యా మెట్ పల్లి ఎస్.ఐ కిరణ్ కుమార్ గారు మానవత ద్రూక్పధం తో స్థానికుల సహాయంతో కంకర తెప్పించి రోడ్డు పై ఏర్పడిన గుంతలను పూడ్చి వేయడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్న ఎస్.ఐ ని పట్టణ ప్రజలు, వాహనదారులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.



## మహిళ డిగ్రీ కళాశాల సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**జగిత్యాల బ్యూరో జనవరి 23 ప్రజాజ్యోతి:**

జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ మహిళల డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో పరాక్రమ దివస్, సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్టిక్ చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ భూమేశ్, షి టీం కానిస్టేబుల్ సౌజన్య, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రమోద పాల్గొని సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్రపై, వారి స్వాతంత్ర పోరాటంపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వహించిన ఉపన్యాస పోటీలో ప్రథమ స్థానంలో సయ్యద్ ఫలక్,బి. అంజలి,వ్యాస రచన పోటీలో ప్రథమ బహుమతి హర్షిని, ద్వితీయ బహుమతి పి.అంజలి,తృతీయ బహుమతిని నివేదిత గెలుపొందారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం వాలంటరీ మారం గణేశ్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ సంగీత రాణి,శ్రీలత,అధ్యాపకులు నీరజ,సునీత, రామచంద్రం, వరప్రసాద్ పాల్గొన్నారు.



## పరామర్శ

**కొడిమ్యాల,జనవరి 23,(ప్రజాజ్యోతి):**

మండలం కొనాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త దుమాల నర్సయ్య ప్రమాదవశాత్తు కాలు ఎముకకు గాయం కాగా ఆయనను మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గురువారం పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని అండగా ఉంటానని హామీ ఇచ్చాడు.



## క్యాట్ లో జగిత్యాల శ్రీ చైతన్య విద్యార్థుల విజయ కేతనం

**జగిత్యాల టౌన్ జనవరి 23 ప్రజా జ్యోతి:**



జగిత్యాల జిల్లా కృష్ణానగర్ లో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో సోమ వారం విడుదలైన క్యాట్'నాలెడ్జ్ అసెస్ మెంట్ టెస్ట్) సెకెండ్ లెవల్ పరీక్షలో స్థానిక చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు విజయ దుందుయి మ్రోగించారు. 65 మంది విద్యార్థులు క్యాట్ పరిక్షలో విజయం సాదించారు. 11 మంది విద్యార్థులు 100 రూపాయల క్యాష్ ప్రైజ్ మనీ కూడా గెలుపొందారు. ఎస్. ప్రబల్, ఎమ్ ఇష, ఎన్.నిత్య. ఓ-వనీజ్, ఎస్ సాన్వి, బి దీక్షిత, టి.శీయ, పి. సత్యవ్రత్, ఎన్. దీక్షిత్, జి. యోష్ పి, సంజన ఒక్కొక్కరు 1000 రూపాయల చొప్పున క్యాష్ ప్రైజ్ గెలుపొందారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి. సచిన్ మాట్లాడుతూ శ్రీ చైతన్య టెక్నోకం కులం మైక్రో లెవల్ టీచింగ్, ఉపాధ్యాయుల అంకిత భావం, తల్లితండ్రుల సహకారం, విద్యార్థుల కృషి వల్లనే ఈ ఫలితాలు పొందడం సాధ్యమైందని కొనియాడారు. ఈ కార్య క్రమం లో ఎజిఎం రాజు, కోఆర్డినేటర్ నాగరాజు, డీన్ చిడారి శ్రీనివాస్, ఐపిఎల్ ఇంచార్జి కిరణ్ ఒలంపియాడ్ ఇంచాల్చి మురళి కృష్ణ ఉపాధ్మాయిని, ఉపాధ్యాయులు తల్లి తండ్రులు పాల్గోని విజయం సాదించిన విద్యార్థులను అభినందించారు.

# దేశభక్తికి,సాహసానికి ప్రతీక నేతాజీ సుభాష్ చంద్రబోస్

### ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ కృష్ణప్రియ



**సుల్తానాబాద్,జనవరి 23 (ప్రజా జ్యోతి):**

బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా సాయుధ పోరాటానికి సిద్ధపడిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశభక్తికి, సాహసానికి ప్రతీక అని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణంలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు, యజమాన్యం పుర వీధు(ల గుండా నేతాజీ నినాదాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ప్రజలకు నేతాజీ గురించి అవగాహన కల్పించేందుకు పబ్లిక్ ను నేతాజీ గురించి అడిగిన ప్రశ్నలకు పబ్లిక్ సరియైన సమాధానాలు ఇచ్చి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు.ఈ సందర్భంగా చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు. నేతాజీ జీవితం యువతకు స్ఫూర్తిదాయకం అని,దేశ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం పొందిన మహోన్నత నాయకుడు నేతాజీ సుబాష్ చంద్రబోస్ అని, సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుండి తరిమికొట్టొచ్చని నమ్మిన నేతాజీ సుబాష్ చంద్రబోస్ దానిని ఆచరణలో పెట్టి `ఆజాద్ హింద్ ఫౌజ్ ``సైన్యాన్ని స్థాపించి స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రధాన భూమిక పోషించారని తెలిపారు. దేశం కోసం 11 సార్లు జైలు జీవితాన్ని గడిపారని, ICS ఉద్యోగాన్ని దేశం కోసం తృణప్రాయంగా తేజించరని ``మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంతరం ఇస్తాను` అంటూ దేశ యువతలో స్వాతంత్రకాంక్షలు రగిల్చారని అన్నారు. అన్యాయాన్ని, అవినీతిని ప్రశ్నించే నైజాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని తద్వారా నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకై మనం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ ర్యాలీలో సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు సుభాష్ చంద్రబోస్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

**చొప్పదండి ,జనవరి 23 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, మహనీయులు నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో సుభాష్ చంద్రబోస్ త్యాగం మరువలేనిదన్నారు. తనకు మొదటి ప్రాధాన్యత దేశం మాత్రమేనని తర్వాతనే నేను, నా కుటుంబం అనుకునే గొప్ప మహోన్నత వ్యక్తిత్వం కలవారన్నారు. దేశం కోసం చావడానికైనా సిద్ధంగా ఉండాలని, లేకుంటే దేశంలో బ్రతికే హక్కు ఎక్కడిదన్న గొప్ప దేశ భక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. కార్యక్రమంలో డీసీసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పెరు




మాండ్ల గంగయ్య గౌడ్ , వొళ్ళల కృష్ణహరి,గుర్రం రమేష్ గౌడ్, మునీగాల సుధాకర్ గౌడ్, నేరుమట్ల మల్లేశం,తొడేటి డేవిడ్, దుస కైలాషపతి, పఠూరి ప్రసాద్, చికట్ల గంగరాజు, యమ తిరుపతి, అజయ్ బాబు, కృతం పురుషోత్తం,ఆకుల సురేష్ , జహంగీర్, నెంబర్ కనకయ్య,రజాక్,గడమల్ల గంగారం,ఇరుకుల్ల సంతోష్, బండారి రాజేష్, గొల్లె సంపత్, కల్యాణపు శ్రీనివాస్, ఇసారపు అజయ్ ,తోడేటి విద్యా సాగర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిరిడి సాయి భజన మండలి సత్సంగ్ కార్యక్రమం

**చొప్పదండి జనవరి 23 (ప్రజా జ్యోతి):**

కరీంనగర్ లో రాగంపేట ఆర్యవైశ్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యం లో జరుగుతున్న బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మచే శ్రీ మహాభారత ప్రవచన జ్ఞాన యజ్ఞం కార్యక్రమం లో బాగంగా గురువారం చొప్పదండి షిర్డీసాయి భజనమండలి ఆధ్వర్యంలో ఘనంగా సత్సంగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయి మహిళా సేవా సమితి బృందంచే హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. నిర్వహణ కమిటి చైర్మన్ నలుమాచు మనోహర్, నలుమాచు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో షిర్డిసాయి భజనమండలి, సాయి మహిళా సేవా సమితి సభ్యు



లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దండే లింగన్న, దూస రాము, పిట్టల రఘు, పూదరి లస్మయ్య, కొక్కుల మునీందర్, బత్తుల రవి, దండే కొముర‌య్య, మంచి కట్ల మల్లేశం, కొత్తపెల్లి లక్ష్మణ్ బాబు, దండే లావణ్య, కటకం రమాదేవి, దూస లావణ్య, కొత్తపెల్లి విజయలక్ష్మి, దూస శారద పాల్గొన్నారు.

## మహిళల రక్షణ కోసం చట్టాలు

### జూనియర్ సివిల్ జడ్జ్ గణేష్



**సుల్తానాబాద్, జనవరి 23 (ప్రజా జ్యోతి):**

మహిళల రక్షణ కోసం న్యావిభాగంలో అనేక చట్టాలు చేయడం జరిగిందని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జ దుర్గం గణేష్ అన్నారు. గురువారం మండలంలోని గర్రెపల్లి తెలంగాణ మోడల్ స్కూల్లో జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి రోజుల్లో అన్ని విభాగాలలో బాలికలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని . అయినప్పటికీ బాలికలు అనేక సందర్భాలలో వివక్షతలకు మరియు లైంగిక వేధింపులు ఎదుర్కుంటున్నారని, బాలికలు మహిళలల సంరక్షణ కోసం న్యాయ విభాగంలో అనేక చట్టాలు చేయడం జరిగిందని,ప్రతీ ఒక్కరు ఈ చట్టాల పైన అవగాహణ కలిగి ఉండి వివక్షతల కు గురికాకుండా తమను తాము కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గోల్డీ బల్బీర్ కౌర్ , వైస్ ప్రిన్సిపాల్ వై.కొండయ్య , సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పడాల. శ్రీరాములు, జనరల్ సెక్రటరీ జె.రమేష్, ప్రభుత్వ సహాయ ప్లీడరు డి. ఆంజనేయులు, న్యాయవాదులు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ ఈఈ కుటుంబానికి ఎమ్మెల్యే , కలెక్టర్ పరామర్శ

**కరీంనగర్ బ్యూరో, జనవరి 23, (ప్రజాజ్యోతి)**

పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్ కు గుండెపోటు రాగా అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించాడు. సమాచారం తెలుసుకున్న కలెక్టర్ పమేలా సత్పతి, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్ హాస్పిటల్ కు వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి ఆకస్మికంగా మృతి చెందడం పై విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు.



## ఆర్నకొండ కాంగ్రెస్ అధ్యక్షునిగా గంగారాం



**చొప్పదండి, జనవరి 23 (ప్రజా జ్యోతి):**

మండలంలోని ఆర్నకొండ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా గడమల్ల గంగారాం ను నియమిస్తూ చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. తన నియామకానికి సహకరించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకు గంగారాం కృతజ్ఞతలు తెలియజేశారు.

## గీర్వాణి పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతోత్సవం



**చొప్పదండి, జనవరి 23 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర సమరయోధుడని, గొప్ప నాయకుడని, ఆజాద్ హింద్ ఫౌజును స్థాపించాడని, మన భారతదేశ బ్రిటిష్ పరిపాలన ఉక్కు సంకెళ్ల నుండి విముక్తి పొందడం కోసం, స్వేచ్ఛ స్వతంత్రాల కోసం సమరం జరిపిన యోధులలో ముఖ్యుడని, సుభాష్ చంద్రబోస్ ను నేతాజీగా పిలవడం జరుగుతుందని వివరించారు. ప్రధానోపాధ్యాయురా లు అందుర్తి లత, పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివా స్, యోగా మాస్టర్ సత్తినేని శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, హైమావతి, సంజన, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలుఅదనపు కలెక్టర్ వేణు



**సుల్తానాబాద్, జనవరి 23 (ప్రజా జ్యోతి):**

అర్హులు అందరికీ సంక్షేమ పథకాలు అమలు అవుతాయని జిల్లా అదనపు కలెక్టర్ వేణు అన్నారు. గురువారం మండలంలోని నరసయ్య పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభకు హాజరై మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేల ఆధారంగా జాబితాలో నమోదైన వారికి సంక్షేమ పథకాలు 100% అందుతాయని సందేహాలు అవసరం లేదన్నారు. గ్రామసభల ద్వారా అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అధికారులు ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు. జాబితాలో పేర్లు లేని వారి నుండి దరఖాస్తులను స్వీకరించారు. . ఇది నిరంతర ప్రక్రియ అని తైసిల్, ఎంపీడీవో కార్యాలయంలో అర్హులైన వారు దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని వీటితోపాటు మీ సేవ లో దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, వ్యవసాయ అధికారి డేవిడ్ రాజు, స్థానిక ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు లబ్ధిదారులు పలువురు పాల్గొన్నారు.

# గ్రామసభలు ఉత్తముచ్చటేనా?

### రానున్న ఎన్నికల స్టంట్ కోసమే గ్రామ సభలు

### తూ తూ మంత్రంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం సిగ్గుచేటు ...

### కరీంనగర్ జిల్లాలో మాజీ మేయర్ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ మీడియా సమావేశం

*కరీంనగర్ బ్యూరో, జనవరి 23, (ప్రజాజ్యోతి)*



బూటకపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక మొండిచెయ్యి చూపిన కాంగ్రెస్ పై ప్రజల్లో ఆగ్రహం వెల్లువెత్తుతూనే ఉన్నదని మాజీ మేయర్ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ మండిపడ్డారు. అన్ని అర్హతలు ఉన్నా గతంలోనూ దరఖాస్తు చేసుకున్నా జాబితాలో పేర్లు రాలేదని, లబ్ధిదారులుగా ఎంపిక చేసిన వారికి రశీదు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలు కేవలం ఎన్నికల స్టంట్ కోసమే అని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులను ఎంపిక చేశారని, రుణమాఫీ, పింఛన్లు అందడం లేదని, మహాలక్ష్మి డబ్బులను ఎప్పుడు పంపిణీ చేస్తారని అధికారులు, ప్రజాప్రతినిధులపై ఆయా గ్రామస్తులు ప్రశ్నల వర్షం కురిపించడమే కనిపించిందని ఆయా గ్రామాల్లో ఎదురైన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక అధికారులు, పజాప్రతినిధులు తలలు పట్టుకున్నారని , పలుచోట్ల సర్వే సరిగ్గా లేదని, అవకతవకలు జరిగాయని అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని సర్దార్ రవీందర్ సింగ్ గారు అన్నారు . ఇందిరమ్మ ఇండ్లపై కాంగ్రెస్ ప్రభుత్వం కర్కశంగా వ్యవరిస్తుంది.ఉన్నవారికే ఇండ్లిస్తరా? గరీబోళ్లను పట్టించుకోరా?' అంటూ సర్దార్ రవీందర్ సింగ్ గారు ధ్వజమెత్తారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ప్రజా సమస్యలను పరిగణనలోకి తీసుకుని గ్రామ సభల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పారదర్శకంగా దృష్టిసారించి అర్హులకే పథకాలను అమలు చేయాలని సర్దార్ రవీందర్ సింగ్ గారు డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో గుంజపడుగు హరిప్రసాద్, ఎడ్ల అశోక్, పొన్నం అనిల్ గౌడ్, కెమసారం తిరుపతి, పెండ్యాల మహేష్, మేకల చంద్రశేఖర్ యాదవ్, తూల భాస్కర్ రావు తదితరులు ఉన్నారు.

## చొప్పదండి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం



*చొప్పదండి, జనవరి 23(ప్రజా జ్యోతి):*

చొప్పదండి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం గురువారం చైర్ పర్సన్ నీరజ, కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి వార్డులోనూ సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం తదితర పనులు చేపట్టుటకు నిర్ణయించారు. ప్రతి వార్డుకు మూడు లక్షల రూపాయలు నిధులు వెచ్చించనున్నట్లు తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 కింద మంజూరైన నిధులతో కెపాసిటీ బిల్డింగ్ ఐఇసి కాంపోనెంట్స్ పనులు చేపట్టడానికి నిర్ణయించారు. కాగా అభివృద్ధి పనులకు 15 ఆర్థిక సంఘం, మున్సిపల్ సాధారణ నిధుల నుండి కేటాయించుటకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించారు. సమావేశంలో వైస్ చైర్పర్సన్ విజయలక్ష్మి, మేనేజర్ ప్రశాంత్ కుమార్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకున్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



*ముత్తారం జనవరి, 23 (ప్రజా జ్యోతి )*

అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాంద్ పాషా అనారోగ్యంతో ఇటీవల కరీంనగర్ లోని అపోలో రీచ్ ఆస్పత్రిలో చేరి చికిత్స పొంది ఇంటికి రాగా గురువారం రోజు కాంగ్రెస్ పార్టీ ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ముత్తారం మండలం EX ఎంపీపీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ SC సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లినేని బుచ్చం రావు చాంద్ పాషాను ఆరోగ్య వివరాలు తెలుసుకొని పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో పూసాల సంపూర్ణ చారి,సల్వాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## యువత దేశభక్తిని పెంచుకోవాలి

*హుజురాబాద్ జనవరి23, ప్రజా జ్యోతి :*

నేటి యువత దేశభక్తిని పెంచుకోవాలని ఏబీవీపీ నగర కార్యదర్శి జన్ను తేజ పిలుపునిచ్చారు. నేతాజి 128వ జయంతిని పురస్కరించుకొని గురువారం ఏబీవీపీ హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో పరాక్రమ దివస్ ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మరణం లేని మహావీరుడు, భరత మాత ముద్దుబిడ్డ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తిగా దేశం కోసం యువత తెగించి పోరాడాలని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటీష్ పాలకుల గుండెల్లో సింహం వలె నిద్రించారని తెలిపారు. నాకు రక్తాన్నివ్వండి, మీకు దేశాన్నిస్తాను అంటూ యువతలో స్వతంత్ర్య కాంక్షను రగిలించిన స్ఫూర్తిప్రధాతగా అభివర్ణించారు. జైహింద్ నినాదంతో నరనరాన దేశభక్తిని నింపి, అజాద్ హింద్ ఫౌజును స్థాపించిన నేతాజీ చరిత్రను ప్రతీ ఒక్కరు. తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నగర హాస్టల్స్ కన్వీనర్ పెరుగు అభిలాష్, నగర సంయుక్త కార్యదర్శి విజయ్, నగర ఉపాధ్యక్షులు భరత్, యశ్వంత్, శివ పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

### ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

### వివిధ శాఖల అధికారుల సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ బ్యూరో, జనవరి 23, (ప్రజాజ్యోతి)*

జిల్లా కేంద్రంలో నేడు(శుక్రవారం) కేంద్ర పట్టణ అభివృద్ధి గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపట్టిన అంబేద్కర్ స్టేడియంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్, గీతాభవన్ సమీపంలో మల్టీపర్పస్ పార్క్, హౌసింగ్ బోర్డ్ కాలనీలో 24 గంటల తాగునీటి సరఫరా, కుమార్ వాడి ఉన్నత పాఠశాలలో స్మార్ట్ తరగతి క్లాసులను ప్రారంభించనున్నారు. ఈ మేరకు గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. రూట్ మ్యాప్, ట్రాఫిక్ సమస్య, ప్రోటోకాల్, బందోబస్తు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. పబ్లిక్ మీటింగ్ వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. వేదిక వద్ద ప్రోటోకాల్ సమస్య రాకుండా చూడాలన్నారు. తాగునీరు, సరిపడ కుర్చీలు ఏర్పాటు చేయించాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. మంత్రి ప్రారంభించే ప్రతిచోట స్టాండింగ్ బోర్డు, ఫోటో సెషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఆయా చోట్ల శానిటేషన్, క్లీనింగ్ చేపట్టాలన్నారు. ఆయా రూట్లలో వీధులను స్వీపింగ్ యంత్రాలతో శుభ్రం చేయించాలన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)ప్రపుల్ దేశాయ్, నగర కమిషనర్ చాహత్ బాజ్ పేయ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీఓ మహేశ్వర్, నగరపాలిక ఎస్ఈ రాజ్ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ఏర్పాట్లు పరిశీలన..

అనంతరం కలెక్టర్.. ఉన్నత అధికారులతో కలిసి అంబేద్కర్ స్టేడియంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్, మల్టీపర్పస్ పార్క్, హౌసింగ్ బోర్డు కాలనీ వాటర్ ట్యాంక్ పరిసరాలు, కుమార్ వాడి పాఠశాలలకు వెళ్లి ఏర్పాట్లను పరిశీలించారు. పబ్లిక్ మీటింగ్ జరిగే వేదికను పరిశీలించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అతిథుల కోసం ఆర్అండ్ గెస్ట్ హౌస్ వద్ద ఏర్పాట్లు పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.

## జయంతే తప్ప, వర్ధంతి లేని ఏకైక మహోన్నతమైన నాయకుడు , ఫ్రీడమ్ ఫైటర్ మన నేతాజీ సుభాష్ చంద్రబోస్

*కరీంనగర్ బ్యూరో, జనవరి 23, (ప్రజాజ్యోతి)*



జనవరి 23, 1897 న జన్మించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత దేశ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడని , జయంతే తప్ప , వర్ధంతి లేని ఏకైక మహోన్నతమైన నాయకుడు మన నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున కరీంనగర్లోని సుభాష్ నగర్ లో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసా వాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే, సుభాష్ చంద్రబోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన గొప్ప యోధుడన్నారు . మీ రక్తాన్ని ధారపోయండి ..మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తానని చెప్పి భారత ప్రజలను బ్రిటిష్ వ్యతిరేక పోరాటంలో తమతో పాటు చేరమని బోస్ పిలుపునిచ్చారని తెలిపారు. ముఖ్యంగా దేశ స్వతంత్రం కోసం ఆజాద్ హింద్ ఫౌజ్ , ఇండియన్ నేషనల్ ఆర్మీని బోస్ స్థాపించారన్నారు. జైహింద్ అనే ఉత్తేజ పూరితమైన నినాదంతో, స్వాతంత్రం ఒకరు ఇచ్చే బిక్ష కాదు, యుద్ధం చేసి సాధించుకోవాల్సిన హక్కు అని ఎలుగెత్తి చాటిన నాయకుడు నేతాజీ అన్నారు. మొట్టమొదటి స్వతంత్ర భారత ప్రభుత్వాన్ని అండమాన్లు ఏర్పాటు చేసిన ఘనత నేతాజీ దే నన్నారు. బ్రిటిష్ పాలెం నుండి భారత దేశ స్వతంత్రానికి మార్గం సుగమం చేసిన సాధన పద నిర్మాణ దక్షుడు, జాతీయ భావాలున్న నిజమైన విప్లవ నేత పుట్టినరోజు వేడుకలను ప్రతి ఏటా పండుగల నిర్వహించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రధానంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ మరణం కూడా వివాదాస్పదమైందని, 1945 ఆగస్టు 18 లో తైవాన్లో జరిగిన విమాన ప్రమాదంలో బోసు మరిణించాడని ప్రకటించినప్పటికీ, అతను ప్రమాదం నుంచి బయట పడి అజ్ఞాతం లోకి వెళ్ళాడని , ఆయన ఇంకా జీవించి ఉన్నారనే విశ్వాసంతో ఆయన వర్ధంతి కార్యక్రమాలు జరగవన్నారు. ఇట్టి కార్యక్రమంలో కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, నాయకులు బల్బీర్ సింగ్, పాదం శివ రాజ్, కైలాస నవీన్, శీను, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.



# రసాభాసగా ప్రజా పాలన గ్రామసభలు

### ప్రజా పాలన గ్రామసభలో దరఖాస్తు దారుల పేర్లు ప్రకటన

### లబ్దిదారులను గ్రామ సభలోనే ఎంపిక చేయాలని కొందరు పట్టు



**కొడకండ్ల / జనగామ, జనవరి 23, (ప్రజాజ్యోతి) :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామసభలు గురువారం కొడకండ్ల మండల కేంద్రంతో పాటు ఏడునూతుల, రామవరం గ్రామాలలో రసాభాసగా మారాయి. మండల కేంద్రంలో తహసిల్దార్ కోలా చంద్రమోహన్ అధ్యక్షతన, రామవరం, ఎడునూతుల గ్రామాలలో వ్యవసాయ అధికారి విజయ్ రెడ్డి, ఎంపీడీవో శేషాద్రి సూరి, మండల ప్రత్యేక అధికారి రవీందర్ ల ఆద్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభ సమావేశంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆత్మీయ రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాలకు ప్రజా పాలన ద్వారా తీసుకున్న దరఖాస్తుదారులను గ్రామ సభలో ప్రకటించటంతో గ్రామస్తులు కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. దరఖాస్తు చేసుకున్న వారిలో అందరి పేర్లు రాలేదని, కావాలనే కొందరి పేర్లు తీసివేసారని సభలో నిలదీశారు. కేవలం దరఖాస్తు దారుల పేర్లు మాత్రమే ప్రకటించి లబ్ధిదారులను గ్రామసభ ద్వారా ఎంపిక చేయటం లేదని, దరఖాస్తుదారుల పేర్లు ప్రకటించడానికే గ్రామ సభలు నిర్వహిస్తున్నారా అని, లబ్ధిదారులను గ్రామ సభలోనే ప్రకటించాలని కొందరు పట్టుబట్టారు. దరఖాస్తు ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని, దరఖాస్తుదారుల లిస్టులలో పేరు రాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తుదారులలో అనర్హులు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులు తెలిపినప్పటికీ కొందరు సభలలో గందరగోళం సృష్టించారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామసభలు రసభాసగా మారాయి. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, ఏఈఓ నవ్య, గ్రామ కార్యదర్శి మహేష్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కు నేడు కట్టర్ రాక ...

### 24 గంటలపాటు తాగునీటి సరఫరాను ప్రారంభించనున్న కేంద్ర మంత్రి

### బండి సంజయ్ తో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న మనోహర్ లాల్ కట్టర్

### బైపాస్ రోడ్ లో డంప్ యార్డ్ ను సందర్శించున్న కేంద్ర మంత్రి

### హౌజింగ్ బోర్డు కాలనీలో జరిగే బహిరంగ సభకు హాజరుకానున్న కట్టర్

### కేంద్ర మంత్రి పర్యటనలో పాల్గొననున్న రాష్ట్ర మంత్రులు పొంగులేటి, పొన్నం..

**కరీంనగర్ బ్యూరో, జనవరి 23, (ప్రజాజ్యోతి)**

కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ నేడు ఉదయం 10.30 గంటలకు కరీంనగర్ కు రానున్నారు. రేపు ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ కేంద్ర మంత్రికి స్వాగతం పలుకుతారు. అక్కడి నుండి నేరుగా పొంగులేటి, పొన్నంతో కలిసి కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ప్రత్యేక హెలికాప్టర్ లో కరీంనగర్ లోని స్పోర్ట్స్ స్కూల్ కు చేరుకుంటారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అక్కడ కట్టర్ కు ఘన స్వాగతం పలుకుతారు. అనంతరం సంజయ్ తో కలిసి నేరుగా ఆర్ అండ్ బి గేస్ట్ హౌజ్ కు వస్తారు. అక్కడి పోలీస్ గౌరవ వందనం స్వీకరిస్తారు.అనంతరం బండి సంజయ్, రాష్ట్ర మంత్రులతో కలిసి ఉదయం 11 గంటలకు తెలంగాణ చౌక్ కు విచ్చేసి రూ.8.2 కోట్లతో మల్టీపర్పస్ స్కూల్ లో చేపట్టిన పార్క్ పనులను ప్రారంభిస్తారు. అక్కడి నుండి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియం వద్దకు వెళతారు. రూ.22 కోట్లతో నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్, అనుబంధ పనులను ప్రారంభిస్తారు. అక్కడి నుండి హౌజింగ్ బోర్డు కాలనీకి వెళతారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హౌజింగ్ బోర్డు కాలనీ పరిధిలో రోజంతా మంచి నీళ్లను సరఫరా చేసే చారిత్రక కార్యక్రమాన్ని బండి సంజయ్ తో కలిసి ప్రారంభించనున్నారు. ఇకపై హౌజింగ్ బోర్డు కాలనీ పరిధిలోని 2,660 ఇండ్లకు ప్రతిరోజు 24 గంటలపాటు తాగునీటిని సరఫరా కానుంది. ఇప్పటి వరకు దేశంలోని ఒకటి, రెండు పట్టణాల్లో మాత్రమే ఇటీవల 24 గంటలపాటు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని ఏ పట్టణంలోనూ 24 గంటలపాటు నిరంతరాయంగా మంచి నీటిని సరఫరా చేస్తున్న దాఖలాల్లేవు. కరీంనగర్ ఆ రికార్డును సాధించబోతోంది. రూ.18 కోట్ల వ్యయంతో చేపట్టిన నిరంతరాయ మంచి నీటి సరఫరా పనులన్నీ పూర్తయ్యాయి. తద్వారా తెలుగు రాష్ట్రాల్లోనే ఎక్కువ ఇళ్లకు 365 రోజులపాటు తాగునీటిని అందించిన ఘనత కరీంనగర్ కార్పొరేషన్ కు దక్కబోతోంది. ఈ కార్యక్రమం అనంతరం కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్, బండి సంజయ్ కుమ్మర్ వాడి హైస్కూల్ కు చేరుకుని స్మార్ట్ డిజిటల్ క్లాస్ రూంను ఆరంభిస్తారు. అనంతరం హౌజింగ్ బోర్డు కాలనీలో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. బహిరంగ సభ అనంతరం నేరుగా కరీంనగర్ బైపాస్ రోడ్డులోని డంప్ యార్డ్ ను సందర్శిస్తారు. అక్కడి నుండి నేరుగా హెలిప్యాడ్ వద్దకు చేరుకుని హైదరాబాద్ వెళతారు. సాయంత్రం 4 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. రాష్ట్ర విద్యుత్ శాఖ, మున్సిపల్ శాఖలపై ఉన్నతాధికారులతో కలిసి సమీక్షిస్తారు. అనంతరం తిరిగి ఢిల్లీ బయలుదేరి వెళతారు.

# స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ పాత్ర వెలకట్టలేనిది

### పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్



**కరీంనగర్ టౌన్,జనవరి 23,(ప్రజాజ్యోతి):**

భారత స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర వెలకట్ట లేనిదని పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ అన్నారు,గురువారం నేతాజీ జయంతిని పురస్కరించుకొని సుభాష్ నగర్ లోని ఆయన విగ్రహానికి పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్,ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ విలాస్ రెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లా డుతూ బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రాజు ముక్క భాస్కర్ నాగుల సతీష్,విద్యాసాగర్,డిసిసి సెక్రెటరీ రోళ్ళ సతీష్ కంకణాల అనిల్ మరియు సుభాష్ నగర్ యువత మదన్ కుమార్,చిరంజీవి,పరమేష్,కృష్ణమూర్తి, శ్రీను,అబ్బా శ్రీను,లింగమూర్తి రవి,శంకర్,ఈ రమేష్,భాను ప్రకాష్,సంతు, వెంకటేష్, రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# రేషన్ డీలర్ల నియామక నోటిఫికేషన్

**జమ్మికుంట, జనవరి23, ( ప్రజాజ్యోతి ):**

హుజురాబాద్ డివిజన్ లోని జమ్మికుంట మండలంలో వివిధ గ్రామాలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ చౌక ధరల దుకాణములను నడుపుటకు గాను రేషన్ డీలర్ల నియామకము నోటిఫికేషన్ విడుదల చేసినట్లు హుజురాబాద్ డివిజనల్ అధికారి రమేష్ బాబు తెలిపారు. జమ్మికుంట మండలంలోని పెద్దంపల్లి గ్రామంలో బిసి –ఏ, నగురం గ్రామంలో ఓసి మహిళ, అంకుశపూర్ గ్రామంలో బిసి –సి, రిజర్వేషన్లు అర్హత ఆస్తికి గలవారు తమ తమ ధరఖాస్తులను విద్యార్హతలు,కులము,ప్రాంతీయ దృవీకరణ పత్రములు గెజిటెడ్ అధికారిచే అటెస్టెడ్ చేయించి జత చేసి తేది 24 జనవరి2025 నుండి తేది: 10 ఫిబ్రవరి.2025 సాయంత్రం 5.00 గంటలలోగా సంబందిత రెవిన్యూ డివిజనల్ అధికారి హుజురాబాద్ గారి కార్యాలయములో ధరఖాస్తును రుసుము 250 సహా సమర్పించవలయును...కనీసం10వ తరగతి లేదా అంతకన్నా ఎక్కువ చదివి ఉండాలని వయస్సు 18 సంవత్సరాలు పై బడి 40 సంవత్సరాలలోపు ఉండాలని అన్నారు.

# ఏసిపి పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

### – ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం

**హుజురాబాద్, జనవరి 23, ప్రజా జ్యోతి :**



హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఏసిపి పై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, అలాంటి ఆరోపణలు మానుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను తప్పుదోవ పట్టించేందుకే ఎసిపిపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళితులపై దాడులు జరిగిన సందర్భాలు ఉన్నప్పటికీ కేసులు కాలేదని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను విచారణ చేసి దళితులకు న్యాయం చేస్తున్న ఏసిపి పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని ఆయన అన్నారు.

# బొమ్మల కొలువును సందర్శించిన విద్యార్థులు



**గోదావరిఖని , జనవరి 23(ప్రజాజ్యోతి)**

సింగరేణి ఆర్జీ1 లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువును సింగరేణి స్కూల్ విద్యార్థులు సందర్శించారు.గురువారం గోదావరిఖని ఇల్లందు క్లబ్ లోని బొమ్మల కొలువు ను సందర్శించిన విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయం ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన కుటిరం,మంచే,సంక్రాంతి సంబురాలు,పర్ణశాల,పల్లెటూరి వాతావరణం,సమ్మక్క సారక్క సంస్కృతి,తెలంగాణ సాంస్కృతీ సాంప్రదాయాల పురాతన పనిముట్లు,ప్రత్యేక ఆకర్షణ అర్ధనారీశ్వరుడు వివిధ రకాల బొమ్మలతో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో లేడీస్ క్లబ్ సభ్యులు కవిత,విజయ,శ్రీవాణి, హేమా,కళ్యాణి పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి



**కరీంనగర్ క్రైం,జనవరి 23,(ప్రజాజ్యోతి):**

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన బుధవారం రాత్రి కొత్తపల్లిలో చోటుచేసుకుంది,కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి తెలిపిన వివరాల ప్రకారం కొత్త పెల్లికి చెందిన దండి అభిషేక్(19), కరీంనగర్ వావిలాలపల్లికి చెందిన బండారి రాజు(19),టీజీ02 5745 నంబర్ గల ద్విచక్ర వాహనంపై స్నేహితుని పుట్టినరోజు వేడుకలకు వెళ్లి తిరిగి వస్తుండగా ద్విచక్ర వాహనం మల్కాపూర్ బైపాస్ రోడ్డు వద్ద చెట్టును ఢీ కొట్టింది,ఈ ఘటనలో ఇద్దరి యువకులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు,అతివేగమే ప్రమాదానికి కారణమని తెలుస్తుంది,కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాంబమూర్తి తెలిపారు.

# విద్యార్థులు మాదక ద్రవ్యాల వ్యసనాలకు దూరంగా ఉండాలి

**– మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి**

*జగిత్యాల అర్బన్ జనవరి 23 (ప్రజాజ్యోతి) :*




విద్యార్థులు మాదక ద్రవ్యాల వ్యసానాలకు దూరంగా ఉండాలని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గ్డెన్ లో ఒకేషనల్ నేతాజీ జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి హాజరై నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండ మంచి మార్కులు సాధించాలన్నారు. విద్యార్థులకు మంచి పునాది ఇవ్వడంలో ఉపాధ్యాయ బృందం కృషి ఎనలేనిదని విద్యార్థులు గొప్ప ఎత్తులకు ఎదిగి ఉపాధ్యాయుల పేరును నిలబెట్టాలని సూచించారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని విద్యార్థులు బాధ్యతతో వ్యవహరిస్తూ చదువుపై దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు ఆట పాటలతో అలరించారు. అనంతరం వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సింగం భాస్కర్, బలరామకృష్ణ , మనాపూర్ రాజనర్సయ్య, సత్యనారాయణరావు, బి గంగాధర్, హరిఅశోక్ కుమార్, నేతాజీ జూనియర్ కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇవి ఎన్నికల కోసం చేపట్టిన గ్రామ సభలు కాదు,కేవలం ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సభలు

*ధర్మపురి (జనవరి 23)ప్రజా జ్యోతి :*



ప్రజాపాలన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు కోసం అభ్యంతరాలు, దరఖాస్తుల స్వీకరణ కొరకు గురువారం రోజున ధర్మపురి పట్టణంలోని 13,15 వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో ఏ ఒక్క అధికారి వచ్చి రేషన్ కార్డులను ఇస్తామని,ఇళ్లను ఇస్తామని మిటింగ్ పెట్టి ఒక్క దరఖాస్తు తీసుకోలేదని, సిఎం రేవంత్ రెడ్డి మార్పు కోరుకోనీ అర్హులైన పేదవారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందివ్వాలని గ్రామ గ్రామాన గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని,అర్హులైన వారికి సంక్షేమ ఫలాలను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని,నిన్నటీ రోజున ఉత్తం కుమార్ రెడ్డి జైన గ్రామానికి వచ్చినప్పుడు కూడా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన పేదవారికి ఇవ్వాలని కోరడం జరిగిందనీ,ఇప్పుడు ప్రకటించింది ఫైనల్ లిస్ట్ కాదనీ,లిస్టులో పేరు రానీ వారు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని,మరల గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవాలని,మున్సిపల్ కార్యాలయంలో కూడా దీని కొరకు ఒక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందనీ,అక్కడ కూడా దరఖాస్తులు చేసుకోవచ్చని,ఎన్నికల కోసం చేపట్టే గ్రామ సభలు కాదని,కేవలం ప్రజల కోసం ఏర్పాటు చేసిన సభలు మాత్రమే అని,నా నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల విషయంలో రేషన్ కార్డుల జారీ విషయంలో ఎక్కడ ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కి చెప్పడం జరిగిందని,గత పాలకుల నిర్వాకం వలన తలాపున గోదావరి ఉన్న ధర్మపురి ప్రాంత ప్రజానికానికి నీటి విషయంలో శాశ్వత పరిష్కారం చూపలేదని,రోడ్లు,డ్రైనేజీలు విషయంలో కూడా ఇటీవలె టీ యూ యఫ్ ఐ డీ సీ గ్రాంట్ కింద నిధులను కేటాయించడం జరిగిందనీ వాటికి కూడా శంకుస్థాపనలు చేయడం జరిగిందని,గోదావరిలో మురుగు నీరు కలవకుండా ఒక సివరేజ్ ప్లాంట్ ఏర్పాటుకు కూడా సిఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని,ధర్మపురి లో ఒక రెవెన్యూ డివిజన్,బస్ డిపో, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని,ధర్మపురి ప్రజల అభివృదికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,వైఎస్ చైర్మన్, కౌన్సిలర్,అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న డిప్యూటీ డైరెక్టర్



*ధర్మపురి (జనవరి 23)ప్రజా జ్యోతి :*

గురువారం రోజు ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ నేషనల్ స్టాటిస్టిట్స్ ఆఫీస్ హైదరాబాద్ ఇండియాయన్ అజిత్ కుమార్ గవర్నమెంట్ అఫ్ స్వామివారిని దర్శించుకున్నారు.వీరికి దేవస్థానం పక్షాన మేళతాళాలతో స్వాగతం పలికిన పిదప వేదపండితులు అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం పక్షాన శ్రీ స్వామివారి శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం ఇచ్చి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్ , వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ , పాలెపు ప్రవీణ్ శర్మ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ అర్చకులు చిలుక ముక్కు అశ్విన్ కుమార్, సముద్రాల వంశీకృష్ణ, బొజ్జ సంతోష్ కుమార్ రాజ గోపాల్, సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

## పోరండ్ల గ్రామంలోని భీమేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ జడ్పి చైర్మన్ దావా వసంత సురేష్

*జగిత్యాల అర్బన్, జనవరి23, ప్రజా జ్యోతి:*

జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలోని భీమేశ్వర ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అనంతరం గ్రామ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలు సంవత్సరమైనా కూడా ఏ ఒక్కటి నెరవేరలేదని, ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతై బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఉండాలని, కార్యకర్తలకు ఎలాంటి ఆపద ఉన్న మీకు మేము మరియు పార్టీ అండగా ఉంటుందని అన్నారు.నమ్మి ప్రజలు ఎమ్మెల్యేకు ఓటు వేస్తే అవకాశం కోసం పార్టీ మారిండు. కార్యకర్తలు ఎవరు నిరుత్సాహపడకండి, ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతై కష్టపడి పని చేయండి, వచ్చేది మళ్లీ మన ప్రభుత్వమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కమలాకర్ రావు గంగారెడ్డి,తోట మహేష్ ,లింగన్న, శ్రీను,దేవి రాజలింగం,ప్రమోద్,తోట జగన్,శ్రీనివాస్ తిరుపతి నరేష్, గ్రామ మహిళ అధ్యక్షురాలు జుంబర్తి శాంత యూత్ నాయకులు బలు,రాము,జలంధర్,అంజన్న తదితరులు పాల్గొన్నారు





## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**నిర్వహించిన అల్లిపూర్ గ్రామస్తులు**



*రాయికల్ జనవరి 23 (ప్రజా జ్యోతి )*

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఈరోజు నేతాజీ యూత్ మరియు అల్లీపూర్ గ్రామస్తులు నిర్వహించిన కార్యక్రమంలో రాయికల్ మండల ఎమ్మార్వో మరియు అల్లిపూర్ స్పెషల్ ఆఫీసర్ ఖయ్యూం సార్ గారు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో బాలే చంద్రశేఖర్, డాక్టర్ రాజలింగం, వేముల సతీష్, పోతు శ్రీను,నామని శేఖర్ , డాక్టర్ భూషణం, ఎంబారి వెంకటేష్, గురులింగు మఠం వినయ్, మిట్టపల్లి రాజేందర్, మిట్టపల్లి రవి, అనుమల్ల రాజేందర్ మరియు నేతాజీ యూత్ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా అల్లిపూర్ శివాలయం మెయిన్ గేట్ ఎదురుగా ఉన్న డ్రైనేజీ పై స్లాబ్ నిర్మాణం గురించి కూడా వినతిపత్రం అందజేయడం జరిగింది దీనికి ఎమ్మార్వో గారు సానుకూలంగా స్పందించి తప్పకుండా చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## ధర్మ సమాజ్ పార్టీ & బీసీ ఎస్సీ ఎస్టీ రాజ్యాధికార సాధన సమితి (JAC ) ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కి లక్ష ఉత్తరాల పోస్టు



*జగిత్యాల జనవరి 23( ప్రజా జ్యోతి )*

ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ శివగారు మాట్లాడుతూ భారతదేశ సమస్తాన్ని అధిశాసన రూపంలో నడిపించే సుప్రీం పవర్ భారత రాజ్యాంగం అందరికీ తెలిసిన విషయమే అందుకని భారత గణతంత్ర దినోత్సవం – భారత రాజ్యాంగ అమలైన దినోత్సవం రిపబ్లిక్ డే రోజు జనవరి 26 న జాతీయ జెండా వద్ద భారత రాజ్యాంగ గ్రంథాన్ని దాని రూపశిల్పి డా. అంబేద్కర్ చిత్రపటాన్ని అక్కడ ఏర్పాటు చేయాలని, ప్రతిరోజూ విద్యాసంస్థలలో విద్యార్థులు చదివే ప్రార్థనా స్థానంలో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞగా చదివించేలాగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంస్థలను, ప్రభుత్వేతర సంస్థలను కూడా ఆదేశించాలని డిమాండ్ లేఖను రాస్తున్నామన్నారు త్వరగా అమలు నిర్ణయాన్ని GO ద్వారా తీసుకుంటారనీ ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ రాజ్యాధికార సాధన సమితి సభ్యులు ముసిపట్ల లక్ష్మీనారాయణ గారు (బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి) , అరుణ్ నేత, సురేష్, తిరుపతి గంగరాజం రమేష్ కోటేష్ , వంశీ , గంగాధర్ రాజు మల్లేష్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ క్రీడాకారులను సన్మానించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

*జగిత్యాల, జనవరి 23, ప్రజాజ్యోతి:*



జగిత్యాల జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ క్రీడాకారులు అఖిల్ అభినవ్ యువకులను పథకాలతో సన్మానించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు ముకేష్ కన్నా తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యం అంటే అడిగి తీసుకునే బిక్ష కాదు.. పోరాడి సాధించుకోనే హక్కు



**జగిత్యాల రూరల్ , జనవరి23, (ప్రజా జ్యోతి)**

దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించి, భారత యువతకు ఆదర్శంగా నిలిచిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలో సుభాష్ చంద్రబోస్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావా వసంత సురేష్ ఈ సందర్భంగా దావా వసంత సురేష్ మాట్లాడుతూ...

★ మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి.. నేను మీకు స్వేచ్ఛనిస్తాను.." భారత స్వాతంత్ర్య పోరాట కాలంలో మంత్రంలా వినిపించిన సమర నినాదం ఇది.. 'ఛలో ఢిల్లీ 'జైహింద్ ' అంటూ ఆ మహా నాయకుడు ఇచ్చిన నినాదాలు ఈనాటికీ సజీవంగా ఉన్నాయి.

★ భరతమాత బానిస శృంఖలాలు తెంచడానికి విదేశీ నేలపై తొలి స్వతంత్ర భారత సైన్యాన్ని, తొలి స్వతంత్ర భారత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన యోధుడాయన..

★జననమే తప్ప మరణం లేని మహా నేత.. భారత దేశ ప్రజల హృదయాల్లో 'నేతాజీ'గా చిరస్థాయిగా నిలిచిన అమరుడు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు గంగారెడ్డి, కమలాకర్ రావు,తోట మహేష్ ,లింగన్న, శ్రీను,దేవి రాజ లింగం,ప్రమోద్,తోట జగన్,శ్రీనివాస్ తిరుపతి నరేష్, గ్రామ మహిళ అధ్యక్షురాలు జుంబర్తి శాంత యూత్ నాయకులు లు,రాము,జలంధర్,అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

### కోరుట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు



**కోరుట్ల జనవరి 23 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేసేలా కృషి చేస్తామని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వడి నర్సింగరావు అన్నారు . కోరుట్ల పట్టణంలోని 23వ వార్డులోపుప్పాల ఉమాదేవి ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన వార్డు సమావేశంలో పాల్గొన్న జువ్వడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఇచ్చినటువంటి హామీ మేరకు నాలుగు అంశాల్లో ఇప్పుడు గ్రామ సభలు వార్డు సభ నిర్వహిస్తున్నది ప్రభుత్వం అని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరమ్మ భరోసా తదితర కార్యక్రమాన్ని అందేలా చూస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కమిషనర్ బట్టు తిరుపతి , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ,అన్నం అనిల్, గడ్డమీది పవన్, గడ్డం వెంకటేశం గౌడ్ ,ఎలిసెట్టి భూమారెడ్డి, సోగ్రాభి , నేమురి భూమయ్య తదితరులు పాల్గొన్నారు

# ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో భారతమాత పూజ కార్యక్రమం



**రాయికల్ , ప్రజా జ్యోతి ,జనవరి 23**

రాయికల్ మండలంలో గల కుమ్మరిపల్లి గ్రామంలో ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో భరతమాత పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మజాగరణ ప్రముఖ్ సురేందర్ గారు మాట్లాడుతూ మన హిందూ సంస్కృతి సంప్రదాయాలను ధర్మజాగరణ ద్వారా జాగృతం చేసి సనాతన ధర్మాన్ని కాపాడాలని వారు అన్నారు. హిందువులలో చైతన్యం నింపేందుకే గ్రామ గ్రామాన భారతమాత హారతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో RSS సంపర్క ప్రముఖ్ లక్ష్మీ నరసయ్య గారు, ధర్మ జాగరణ సంయోజక్ శీలం సంతోష్, మాజీ ఎంపీటీసీ ఉడత రవి, రవీందర్ రెడ్డి, పంచతి బాలరాజు, నరేష్, రాజేందర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మాదిగ మిత్రుల సమావేశం

**రాయికల్,జనవరి 23,ప్రజాజ్యోతి**

రాయికల్ మండలం లోని మూటపెల్లి గ్రామం లో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దొబ్బల వేణుగోపాల్ మాట్లాడుతూ ఫిబ్రవరి 7 వ తేదిన గౌరవ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో వేయి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమం గురించి వివరించడం జరిగింది రాయికల్ మండలం లోని ప్రతి గ్రామం నుండి మాదిగ బిడ్డలు అందరూ కలిసి వచ్చి ఫిబ్రవరి 7 న జరిగే లక్ష డప్పుల వేయి గొంతులు ప్రోగ్రాన్ని విజయవంతం చేయాలని పిలుపును ఇచ్చారు అలాగే మూటపెల్లి గ్రామ కమిటీ వేయడం జరిగింది గ్రామ అధ్యక్షుడు గా పెంట మహేందర్ ఉపాధ్యక్షుడు గా మారంపెల్లి దిలీప్ ప్రధాన కార్యదర్శి గా బట్టు వినయ్ కార్యదర్శి గా బట్టు రాజేష్ లను నియమించడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి బెక్కేం వెంకటేష్ ప్రచార కమిటీ సభ్యులు కండ్లపెల్లి నరేష్ మరియు మూటపెల్లి గ్రామ మాదిగ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**రాయికల్ , ప్రజా జ్యోతి,జనవరి 23**

భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా రాయికల్ మండలం రామాజీపేటలో గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి గణేష్ ఉత్సవ కమిటీ రామాజీపేట వారి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా సభ్యులు దుగ్యాల రమాపతిరావు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు. నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదుర్కొనేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు స్వతంత్ర భారతావని కోసం ఆయన చేసిన పోరాటన్ని కీర్తించారు దేశం కన్నా ఏదీ మిన్న కాదు అని చెప్పిన ఆ యోధుని స్ఫూర్తి యువతకు ఆదర్శం కావాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ కమిటీ అధ్యక్షులు , కార్యవర్గం , దుగ్యాల రాజేశ్వర రావు, రవీందర్ రావు, కోల రాజు , సంతోష్ రావు,కొత్తకొండ రవి , పుప్పాల సాయి కృష్ణ, పందిరి శ్రీనివాస్ , ఎనుగంటి రాములు ,ఆర్యన్, నాగేల్లి గంగారం , గంగ స్వామి, పల్లికొండ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్





**జగిత్యాల టౌన్ జనవరి 23,( ప్రజాజ్యోతి ).**

జగిత్యాల పట్టణ 17,18,22,23,24,38 వార్డులలో టియుఎఫ్ఐడి సినిధులు 1 కోటి 3లక్షలతో పలు వార్డులలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం,కమిషనర్ చిరంజీవి,కౌన్సిలర్ లు పద్మ సింగ రావు,చుక్క నవీన్,పులి రమ,జుంబర్తి రాజ్ కుమార్,గుర్రం రాము,దాసరి లావణ్య ప్రవీణ్, ఏఈ అనిల్, నాయకులు వీర బత్తిని శ్రీనివాస్,ప్రభాత్ సింగ్ ఠాగూర్,పోతునుక మహేష్, దుమాల రాజ్ కుమార్,నాయకులు,వార్డు ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



**రాయికల్,జనవరి 23,ప్రజాజ్యోతి**

రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో నేతాజీ యూత్ వారి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 126 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు... నేతాజీ యూత్ సభ్యులు మాట్లాడుతూ... మన దేశానికి స్వాతంత్రం రావడాని నేతాజీ చేసిన కృషి ని నాటి తరాల నుండి నేటి తరాల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఏటా నేతాజీ జయంతి జరపడం చాలా విశేషం .. నేతాజీ విగ్రహం గతంలోనే మొట్ట మొదటగా అలిపూర్ గ్రామంలో లో స్థాపించడం కూడా చాలా గర్వకారణం..అలాగే ఈ జయంతి వేడుకలు గ్రామ నాయకులతో పాటు వివిధ స్కూల్ యాజమాన్యాన్ని ఆహ్వానించి స్కూల్ విద్యార్థులతో నేతాజి చేసిన కృషిని స్పీచ్ ద్వారా ప్రదర్శించి నేటి తరాల పిల్లలకు కూడా తెలియచేశారు..అలాగే నేతాజీ ఆనాడు చెప్పిన విధంగా " నాకు రక్తం ఇవ్వండి నేను మీకు స్వాతంత్రం ఇస్తాను " అనే నినాదాన్ని మేము గౌరవిస్తూ యూత్ సభ్యులు గ్రామ ప్రజల సమక్షంలో గ్రామ యువత తో కలిసి రక్త దానం చేయుటకు నిర్ణయించుకున్నారు...ఇట్టి విషయాన్ని గ్రామ ప్రజల సమక్షంలో తెలియ పరిచిన నేతాజీ యూత్ సభ్యులను పలువురు అభినందించారు.అలాగే గ్రామ నాయకులు కూడా అధిక సం ఖ్యలో పాల్గొని వారికి ఘనంగా నివాళులు అర్పించారు.గ్రామ నాయకు లు కూడా మంచి సందేశాన్ని ఇస్తూ నేతాజీ సుభాష్ చంద్ర బోస్ ని మరో సారి గుర్తు చేస్తూ .వారికి అవకాశం కల్పించిన యూత్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో నేతాజీ యూత్ అధ్యక్షులు పోతు శ్రీనివాస్ , యూత్ సభ్యులు , మాజీ సర్పంచ్ అతినేని గంగారెడ్డి,మాజీ ఎంపిటిసి మోర విజయలక్ష్మి వెంకటేష్ , మాజీ ఉప సర్పంచ్ రాచమడుగు సాగర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ రాజలింగం , పురోహితులు అంగడి భువనేశ్వర్ , పరమేశ్వర్ వినయ్ కుమార్ , ఉపాధ్యాయలు శంకర్,సురేష్,వార్డు సభ్యు లు ఎండి ముజాజ్,నాయకులు బాలే చంద్ర శేకర్, ఎంబారి వెంకటేష్, గొ డ్డండ్ల రాజ గోపాల్, రాజ శేకర్,శ్రీనివాస్, సుతారి తిరుపతి, వేముల సతీ ష్, మిట్టపెల్లి రాజేందర్, చిలుముల గంగారాం మరియు తదితరులు పాల్గొన్నారు.